
02-04-2025
బుధవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 192 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి










# తెలంగాణలో అప్రకటిత ఎమెర్జెన్సీ ఏంటీ..?



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంటి వద్ద భారీగా పోలీసుల్ని మోహరించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూముల్లో జరుగుతున్న విధ్వంసానికి వ్యతిరేకంగా, యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళనలకు మద్దతుగా వెళ్తారేమోనని పోలీసులు కేటీఆర్ ఇంటికి చేరుకున్నారని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. ప్రజా హక్కులను హరిస్తూ, గళాన్ని వినిపించకుండా సైతం కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదని కేటీఆర్ అన్నారు. అక్కడ ఎలాంటి సమస్య లేకపోతే ఎందుకు ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నారని ప్రశ్నించారు.

...మిగతాది 2 లో

## బయోఇంధన రంగంలో విప్లవాత్మక మైలురాయి రిలయన్స్ సీబిజి

- కనిగిరిలో మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శ్రీకారం
- 5ఏళ్లలో రూ.65వేల కోట్ల పెట్టుబడులు, 2.5లక్షల మందికి ఉపాధి



జయభేరి, అమరావతి:

భారత్ లో 2035 నాటికి కర్బన ఉద్గారాలను జీరో స్థాయికి తేవడమే లక్ష్యంగా సాంప్రదాయేతర ఇంధన వనరులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధమైన కృషి జరుగుతోంది. ఈ లక్ష్యసాధన కోసం విజనరీ లీడర్ చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేగవంతంగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర మానవవనరులు, ఐటి,

...మిగతాది 2 లో



## దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తాం

- కేంద్ర హోం మంత్రి అమిత్ షా

జయభేరి, న్యూ డిల్లీ ఏప్రిల్ 1:

2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూలిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గినట్లు వెల్లడించారు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా

...మిగతాది 2 లో



## ప్రజాస్వామ్యం వద్దు.. రాచరికమే ముద్దు

2 లో



## ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు

- పెన్షన్లు ఇచ్చేటప్పుడు గౌరవంగా ఇవ్వాలి : చంద్రబాబు

జయభేరి, అమరావతి, ఏప్రిల్ 1:

ప్రజా సేవల పేరుతో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టామని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పెన్షన్లు ఇచ్చేటప్పుడు గౌరవంగా ఇవ్వాలని కోరారు. ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని అన్నారు. బాపట్ల జిల్లా చినగంజాం మండలం కొత్త గొల్లపాలెంలో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడారు. గతంలో బటన్లు నొక్కామని.. ప్రజల బటన్లు అన్నీ తన పెన్షన్ తో సమానమని చెప్పారు. ముందుండి నడిపించాలనే క్షేత్రస్థాయిలో పని చేస్తున్నానని తెలియజేశారు.. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో మనకంటే తక్కువ పెన్షన్ అందిస్తుందని పేర్కొన్నారు. మళ్లీ అమరావతిని గాడిన పెట్టామని, పనులు వేగంగా జరుగుతున్నాయని చంద్రబాబు స్పష్టం చేశారు.

## జూన్ వరకు భగభగలే



జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 1:

ఎయిర్ ఫ్రయర్.. 'నూనె'తో పనిలేకుండా ఫ్రై చేసి పెట్టే విద్యుత్ పరికరం. ఆరోగ్యం కోసం ఈ మధ్య చాలా మంది దీన్ని వినియోగిస్తున్నారు. ఇది మనం నిర్ణయించిన ఉష్ణోగ్రతలో వేడి గాలిని ఉత్పత్తి చేస్తుంది. ఆ గాలితో లోపలి వస్తువులు వేగిపోతాయి. అంటే మరిగే నూనె

...మిగతాది 2 లో

## ఇంకా ఉంది..

2 లో

## మాటలు ఘనంగా ఉంటే.. చేతలు హీనంగా ఉన్నాయి

- రైతులను ఇంకెన్నిసార్లు మోసం చేస్తారు?: రైతు భరోసాపై హరీశ్‌రావు..



జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 1:

;ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మరోసారి ఫైరయ్యారు. ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడం, మాటిచ్చి మోసం చేయడం, నాలుక మడతేయడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందంటూ మండిపడ్డారు.

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## అప్రకటిత ఎమెర్జెన్సీ ఏంటీ..?

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి వస్తే.. ఆ సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయనకు రక్షణ కల్పించినట్లు కేటీఆర్ గుర్తుచేసుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో నెలలో ఒకసారి కాదు రెండుసార్లు HCU కి రాహుల్ గాంధీ వచ్చారు, అక్కడ ఆయనకు అన్ని రకాల భద్రత, రక్షణ కల్పించామని తెలిపారు. యూనివర్సిటీ విద్యార్థి రోహిత్ వేములకు న్యాయం చేయాలని కోరుతూ విద్యార్థులతో కలిసి రాహుల్ గాంధీ నిరసన వ్యక్తం చేశారు. ఆందోళన సైతం చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. మరి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దగ్గరకు ప్రతిపక్ష నేతలను ఎందుకు అనుమతించడం లేదు. మమ్మల్ని బయటకు వెళ్లకుండా, హెచ్‌సీయూకు చేరకుండా అడ్డుకోవడానికి పోలీసులను మోహరించారు !! రాహుల్ గాంధీ గారు ఈ కపటత్వం ఎందుకు? నాటకాలు అవసరామ.. మీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రపంచానికి ఏ విషయాన్ని దాచడానికి ప్రయత్నిస్తోంది? అని కాంగ్రెస్ అగ్రనేతను కేటీఆర్ ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో ప్రజల ఇండ్లు హెచ్‌సీయూలో పక్షుల గూళ్లు ఇలా ఏదీ కాంగ్రెస్ ప్రభుత్వం వదలలేదు. నోరున్న జనంపైకి బుల్డోజర్ నోరు లేని మూగజీవాల మీదకు బుల్డోజర్ దూసుకొస్తున్నాయి. మూసీలో, హైడ్రాలో మూటల వేట ఆఖరికి హెచ్‌సీయూలోనూ కాసుల వేట మొదలుపెట్టారు. పంటలు ఎండుతున్నాయి నీళ్లు లేవంటూ రైతుల గోస పడుతుంటే.. ఇక్కడ అర్ధరాత్రి బుల్డోజర్ దెబ్బలకు వన్యప్రాణాల హాహాకారాలు చేస్తున్నాయి. చదువులు చెప్పే చోట విధ్వంసం దారునం. విలువగల భూములపై వికృత క్రీడ ప్రజలను పాలించే నాయకుడివా భూములు చెరబట్టే రియల్ ఎస్టేట్ బ్రోకర్‌వా? అప్పుడు ఫుట్‌బాల్‌తో నీకు ఆటవిడుపు, ఇప్పుడు మూగజీవాల ప్రాణాలతో, భావిభారత భవిష్యత్ విద్యార్థులతో ఆటలా? అని ప్రశ్నించారు. ఇది ప్రజాపాలన కాదు ప్రజలను హింసించే పాలన ఇది అప్రకటిత ఎమర్జెన్సీ అమలులో ఉన్న ఇందిరమ్మ రాజ్యం జాగో తెలంగాణ జాగో! అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## విప్లవాత్మక మైలురాయి రిలయన్స్

ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో రిలయన్స్ సంస్థ రూ.65వేలకోట్లతో 500 కంప్రెస్డ్ బయో గ్యాస్ (సిబిజి) ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ఎపి ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా రిలయన్స్ తొలి సిబిజి ప్లాంట్ కు ప్రకాశం జిల్లా కనిగిరిలో 242025 న మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తోపాటు ఇతర మంత్రులు, రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరక్టర్ పిఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ మెంటర్ పివిఎల్ మాధవరావు, రిలయన్స్ బయో ఎనర్జీ బిజినెస్ సిఇఓ హరీంద్ర కె. త్రిపాటి పాల్గొంటారు. బయో ఇంధన రంగంలో ఇదొక మైలురాయిగా నిలవనుంది. రాబోయే 5ఏళ్లలో రిలయన్స్ ఏర్పాటుచేసే 500 సిబిజి ప్లాంట్లకు అనుబంధంగా ఎనర్జీ ప్లాంటేషన్ ద్వారా 5లక్షల ఎకరాల బంజరుభూమి ఉపయోగంలోకి వస్తుంది. రాష్ట్రంలో 2.5లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అన్నిప్లాంట్లు ఉత్పత్తి ప్రారంభిస్తే ప్రతిఏటా 40లక్షల మెట్రిక్ టన్నుల కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి అవుతుంది. వ్యవసాయ అవశేషాలు, పారిశ్రామిక వ్యర్థాలు, మున్సిపల్ ఘన వ్యర్థాలు, ఇంధన పంటల ఆధారంగా రిలయన్స్ సంస్థ పాన్ ఇండియా CBG ప్లాంట్లను నిరర్థక భూముల్లో ఏర్పాటు చేస్తోంది. రిలయన్స్ సంస్థ దేశవ్యాప్తంగా 4 ఇంటిగ్రేటెడ్ సిబిజి హబ్ లను విభిన్న బంజరుభూముల్లో ఏర్పాటుచేస్తుండగా, అందులో ప్రకాశం జిల్లాలో ఒక హబ్ ఏర్పాటుచేస్తోంది. ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం, అనంతపూర్, చిత్తూరు, కడప జిల్లాల్లో అధికంగా బంజరుభూములు ఉన్న ప్రాంతాల్లో సిబిజి ప్లాంట్లను ఏర్పాటుచేస్తారు. రాష్ట్రంలోని నిరర్థక భూముల్లో కేవలం 3నుంచి 4శాతం భూమిలో ఎనర్జీ క్రాప్స్ ద్వారా పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేసే లక్ష్యంతో రిలయన్స్ 500 ఇంటిగ్రేటెడ్ సిబిజి ప్లాంట్లను ఏర్పాటుచేస్తోంది. సిబిజి ప్లాంట్, క్యాప్టివ్ ఎనర్జీ ప్లాంటేషన్ కోసం ప్రతిప్లాంటుకు వెయ్యి ఎకరాల బంజరుభూమి అవసరమవుతుంది. ఒక సిబిజి ప్లాంటు నెలకొల్పడానికి రిలయన్స్ బయో ఎనర్జీ సంస్థ రూ.130 కోట్లు ఖర్చు చేస్తుంది. ఇందులో ప్లాంటు ఏర్పాటుకు రూ.105కోట్లు, సమీప బంజరుభూముల పునరుజ్జీవనానికి రూ.25కోట్లు వెచ్చిస్తుంది. ప్రతి సిబిజి ప్లాంటు ఏటా 7,800 మెట్రిక్ టన్నుల కంప్రెస్డ్ బయోగ్యాస్ తో పాటు 22వేల మెట్రిటన్నుల హైక్వాలిటీ ఫెర్మినేటెడ్ మాన్యూర్ ను ఉత్పత్తిచేస్తుంది. దీనిద్వారా 3వేల ఎకరాల భూమిని సారవంతంగా మార్చవచ్చు. రాష్ట్రంలో నిరుపయోగంగా ఉన్న 5.5లక్షల బంజరుభూముల్లో హైబ్రిడ్ నేపియర్ గ్రాస్, ఇతర ఎనర్జీ పంటలను పెంచడం ద్వారా ఇంటిగ్రేటెడ్ సిబిజి ప్లాంట్లను నెలకొల్పాలని రిలయన్స్ సంస్థ నిర్ణయించింది. సిబిజి ప్లాంట్ల నుంచి ఉత్పత్తి అయ్యే గ్రీన్ ఫెర్టిలైజర్ ను ఉపయోగించి నిరర్థక భూములను ఉత్పాదక భూములుగా మారుస్తారు. దీనిద్వారా ప్లాంట్లు నెలకొల్పే ప్రాంతాల్లో యువతకు ఉపాధి లభిస్తుంది. సిబిజి ప్లాంట్ లకు సమీపంలో ఉత్పత్తి అయ్యే సేంద్రీయ ఎరువుతో సమీప ప్రాంత నిరర్థక భూములను సారవంతంగా మార్చడానికి ఆస్కారమేర్పడుతుంది. భారత్ లో 13 కేటగిరిలకు చెందిన 160 మిలియన్ ఎకరాల బంజరుభూమి ఉండగా, వాతావరణంలో మార్పుల కారణంగా ప్రతిఏటా నిరర్థక భూమి పెరుగుతూ వస్తోంది. దేశంలోని మొత్తం బంజరుభూమిలో 50శాతం భూమి రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లోనే ఉంది. సిబిజి ప్లాంట్ల ఏర్పాటు ద్వారా పెద్దఎత్తున పారిశ్రామికీకరణ జరిగి జిడిపి వృద్ధి చెందుతుంది. అన్నిసిబిజి ప్లాంట్లలో ఉత్పత్తి ప్రారంభమైతే రోజుకు 9.75 లక్షల ఎల్ సివిలను నింపుతుంది. ఇది మొత్తం ఇంధన అవసరాల్లో 5శాతాన్ని భర్తీ చేస్తుంది. సిబిజి ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే 110లక్షల మెట్రిక్ టన్నుల సేంద్రీయ ఎరువు ద్వారా 15లక్షల ఎకరాల భూములను సారవంతంగా మార్చేందుకు ఉపకరిస్తుంది.

## నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తాం

మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా వరుస ఎన్‌కౌంటర్‌లు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ కాల్పుల్లో అనేక మంది మావోలు హతమవుతున్నారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కఠినమైన విధానాన్ని అవలంభిస్తున్నట్లు చెప్పారు. 'నేడు భారత్‌లో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి. తద్వారా కొత్త మైలురాయిని సాధించాం. మోదీ ప్రభుత్వం నక్సలిజం పట్ల కఠినమైన విధానాన్ని అవలంభిస్తోంది. మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి కృషి చేస్తున్నాము. 2026 మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. హోంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. అధికారిక రికార్డుల ప్రకారం..2015లో ఇవి 35 ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా వాటి సంఖ్య 6కు చేరింది. మరోవైపు రాష్ట్రంలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించేందుకు అమిత్ షా ఈనెల 4, 5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కార్యకలాపాలను సమీక్షించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అనంతరం షా ఏప్రిల్ 7, 8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో కూడా పర్యటించే అవకాశం ఉన్నట్లు సదరు వర్గాలను ఊటంకిస్తూ పీటీఐ నివేదించింది.

## మాటలు ఘనంగా ఉంటే..

రైతు భరోసాపై ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ పై తీవ్ర విమర్శలు చేశారు. "మార్చి 31 కల్లా రైతు భరోసా డబ్బులు రైతులందరి ఖాతాల్లో వేస్తామని జనవరి 26న గొప్పగా ప్రకటించారు. మొన్నటి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ మార్చి 31 నాటికి రైతులందరికీ భరోసా డబ్బులు ఇస్తామని చెప్పారు. మాటలు ఘనంగా ఉంటే, చేతలు హీనంగా ఉన్నాయి. మాటలు కోటలు దాటితే.. అడుగు గడప దాటడం లేదు. ముఖ్యమంత్రి మాటలు నమ్మి ఉగాది వేళ ఆశగా ఎదురుచూసిన రైతులకు చేదు అనుభవమే ఎదురైంది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "కేసీఆర్..నాట్ల సమయంలో రైతు బంధు ఇస్తే, రేవంత్ రెడ్డి కోతల సమయం వచ్చినా రైతు భరోసా ఇవ్వడం లేదు. మోసమే తన విధానంగా మార్చుకున్న రేవంత్ రెడ్డి రైతుల్ని అన్ని కోణాల్లో దగా చేస్తున్నడు. రుణమాఫీని దారుణ వంచనగా మార్చిండు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అడుగు ముందుకు పడటం లేదు..డేట్లు మారుతున్నాయి.. డెడ్ లైన్లు మారుతున్నాయి తప్ప.. రైతులకు ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరడం లేదు. కెన్నిసార్లు మోసం చేస్తారు రేవంత్‌రెడ్డి?. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు, అసెంబ్లీలో ప్రకటించినట్లు రైతులందరికీ రుణమాఫీ చేసేదాకా, రైతు భరోసా ఇచ్చే దాకా బిఆర్ఎస్ పార్టీ నిన్ను, నీ కాంగ్రెస్ పార్టీని వెంటాడుతూనే ఉంటుంది. ఎక్కడిక్కడ నిలదీస్తూ, మీ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటుంది" అని హరీశ్‌రావు అన్నారు.

# ప్రజాస్వామ్యం వద్దు..

# రాచరికమే ముద్దు

ఒకప్పుడు ప్రపంచంలో ఏకైక హిందూ రాజ్యంగా ఉండిన నేపాల్‌లో ఇప్పుడు రాచరిక వ్యవస్థను పునరుద్ధరించాలన్న డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. రాచరికాన్ని పునరుద్ధరించాలని, తమ రాజు జ్ఞానేంద్ర షా తిరిగి రావాలని కోరుతూ నేపాల్ ప్రజలు కొన్నిరోజులుగా ఆందోళనలు చేస్తున్నారు.



రాజధాని ఖత్మాండూ వీధుల్లో వేలాది మంది రోడ్లపైకి వస్తున్నారు. కొన్నేళ్లుగా దేశంలో కొనసాగుతున్న రాజకీయ అస్థిర పరిస్థితులతో విసిగిపోయామని, తమకు మిగిలివున్న ఆప్షన్ 'రాజు తిరిగి రావడమే..' అని ఆందోళనకారులు నినదిస్తున్నారు. నేపాల్‌లో దాదాపు రెండున్నర శతాబ్దాల పాటు కొనసాగిన రాచరిక పాలన 2008లో అంతమై.. ప్రజాస్వామ్య పాలన మొదలైంది. అనంతరం కాలంలో రాజకీయ అస్థిరత కారణంగా అనేక ప్రభుత్వాలు మారాయి. రాజు జ్ఞానేంద్ర దిగిపోయిన తర్వాత ప్రజలు 17 ఏళ్లలో 13 ప్రభుత్వాలను చూశారు. సంస్కరణలను అమలు చేయడానికి లేదా స్పష్టమైన దార్శనికత చూపేందుకు ఏ ప్రభుత్వం కూడా పదవీ కాలం చివరి వరకు కొనసాగలేదు. అవినీతి కుంభకోణాలు ఎక్కువయ్యాయి.రెండు శతాబ్దాలకు పైగా నేపాల్‌ను షా వంశీకులే పాలించారు. అయితే మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారులతో కుదిరిన ఒ ప్పందం ఫలితంగా 2008లో నేపాల్‌ను హిందూ రాజ్యంనుంచి లౌకిక సమాఖ్య గణతంత్ర రాజ్యంగా మారుస్తూ ప్రత్యేకంగా ఎన్నికైన జాతీయ అసెంబ్లీ 239 ఏళ్ల రాజరిక వ్యవస్థను రద్దు చేసింది. 1996నుంచి 2006 మధ్య కాలంలో మావోయిస్టుల తిరుగుబాటు కారణంగా 17వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.రాజ్యాంగ వ్యవస్థ అయితే రద్దయింది కానీ అప్పటి నుంచి నేపాల్‌లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. బలహీన సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు కావడం, కొన్ని నెలల్లోనే కూలిపోవడం పరిపాటిగా మారిపోయింది. 2008నుంచి ఇప్పటివరకు 13 ప్రభుత్వాలు

> 2001లో నేపాల్ రాజకుటుంబానికి చెందిన రాజు బీరేంద్ర, రాణి ఐశ్వర్య, ఆ కుటుంబానికి చెందిన మరో ఎనిమిది మంది దారుణంగా మూకుమ్మడి హత్యకు గురి కావడం ఆ దేశ చరిత్రలో పెద్ద మలుపు. యువరాజు దీపేంద్ర తాను కోరుకున్న యువతిని వివాహమాడడానికి కుటుంబం వ్యతిరేకత కాణంగా ఆగ్రహంతో అందరినీ చంపేసి తానూ ఆత్మహత్య చేసుకున్నారు.

మారాయి. అయినా రాజకీయ స్థిరత్వం ఏర్పడలేదు. మరోవైపు నేతల్లో రాజకీయ అవినీతి పెచ్చుమీరింది. దీంతో దేశ ప్రజలలో ఇప్పటి ప్రభుత్వాలపై ఆగ్రహం పెల్లుబుకుతోంది. ఫిబ్రవరి 19న ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా చిట్టచివరి రాజు జ్ఞానేంద్ర షా ప్రజల నుంచి మద్దతు కోరడం ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది. దీని తర్వాత దేశంలో ఆందోళనలు హిం సాత్మకంగా మారాయి. తాజాగా శుక్రవారం జరిగిన హింసలో ఒక జర్నలిస్టు సహా ఇద్దరు మరణించగా పలువురు గాయపడ్డారు. ఆందోళనకారు లు దుకాణాలను దోచుకోవడంతో పాటు పలు వాహనాలకు నిప్పుపెట్టా రు. ఈ హింసాయుత ఘటనలకు జ్ఞానేంద్ర షానే కారణమని ఆరోపిస్తూ ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాని కేపీ ఓలి అత్యవసర మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించారు. ఖాట్మండులో చోటు చేసుకుంటున్న హింసాయు త ఘటనల కారణంగా త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు కూడా.నేపాలీ ప్రజలు తిరిగి రాజరిక వ్యవస్థను కోరుకోవడం వెనుక అనేక కారణాలున్నాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. 2001లో నేపాల్ రాజకుటుంబానికి చెందిన రాజు బీరేంద్ర, రాణి ఐశ్వర్య, ఆ కుటుంబానికి చెందిన మరో ఎనిమిది మంది దారుణంగా మూకుమ్మడి హత్యకు గురి కావడం ఆ దేశ చరిత్రలో పెద్ద మలుపు. యువరాజు దీపేంద్ర తాను కోరుకున్న యువతిని వివాహమాడడానికి కుటుంబం వ్యతిరేకత కాణంగా ఆగ్రహంతో అందరినీ చంపేసి తానూ ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో జ్ఞానేంద్ర షా నేపాల్‌కు రాజయ్యారు. అయితే నేరుగా ప్రభుత్వంపై కంట్రో ల్ సాధించడం కోసం 2005లో పార్లమెంటును రద్దు చేసి ఎమర్జెన్సీ విధించడమే ఆయన అధికారచ్యుతికి దారి తీసింది.రాజరిక పాలనను ముగింపు పలకాలంటూ 2006 ఏప్రిల్‌లో ఏడు పార్టీల నేతృత్వంలో 'జన ఆందోళన' పేరుతో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చెలరేగాయి. దీంతో ఒత్తిడికి తలొగ్గిన జ్ఞానేంద్ర పార్లమెంటును పునరుద్ధరించారు. 2008లో పుష్పకుమార్ దహల్ ప్రచండ నేతృత్వంలోని మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారుల ఆధిక్యత ఉన్న కొత్తగా ఎన్నికైన రాజ్యాంగ అసెంబ్లీ రాచరి క వ్యవస్థ రద్దుకు అనుకూలంగా ఓటు వేయడంతో నేపాల్ ఫెడరల్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా ఏర్పడింది. రాజరిక వ్యవస్థలో నేపాల్ ప్రజలు వాస్తవా నికి సుఖ సంతోషాలతోనే ఉండేవారని చెప్పాలి. పాలకులు భారత ప్రభుత్వంతో అత్యంత సన్నిహిత సంబంధాలను కలిగి ఉండేవారు. అయితే మా వోయిస్టులు తిరుగుబాటు చేయడం మొదలైనప్పటినుంచీ దేశం పేదరికంలోకి జారుకుంది. అప్పటివరకు పర్యాటకులకు స్వర్గధామంగా ఉండిన నేపాల్ క్రమంగా ఆర్థిక సంక్షోభంలోకి జారుకుంది. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వాలు ఇచ్చిన హామీలేవీ నెరవేరకపోవడంతో తిరిగి రాజరిక వ్యవస్థ రావాలన్న డిమాండ్ బలపడుతూ వచ్చింది. అదే ప్రస్తుత అశాంతికి దారితీసింది. జ్ఞానేంద్రకు పెరుగుతున్నమద్దతు తిరిగి రాచరిక వ్యవస్థ ఏర్పాటుకు దారి తీస్తుందా అన్న ప్రశ్నకు మాత్రం సరైన సమాధానం లేదు.

## జూన్ వరకు భగభగలే

అవసరం లేకుండానే కూరగాయలైనా.. మాంసాహారమైనా 'ఫ్రై' అయిపోతుందన్నమాట. ఈ ఉపోద్ఘాతం అంతా ఎందుకంటే.. భారతదేశం ఓ 23 నెలల పాటు ఎయిర్ ఫ్రయర్ గా మారిపోనుంది. వినడానికి అతిశయోక్తిలా ఉన్నా.. వాతావరణ శాఖ హెచ్చరికలు అచ్చంగా అలాగే ఉన్నాయి. సాధారణంగా ఏప్రిల్, మే నెలల్లో భారత్‌లోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. తెల్లటి మంచు దుప్పటి కప్పుకునే హిమగిరులు సైతం కరిగి పచ్చని పచ్చిక బయటపడుతుంది. ఇది ప్రతి వేసవిలో సర్వ సాధారణమే. కానీ.. ఈ ఏడాది అలా కాదు అంటున్నారు భారత వాతావరణ శాఖ అధికారులు. ఈ వేసవిలో ముఖ్యంగా ఏప్రిల్ - జూన్ మధ్య కాలంలో దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో సాధారణం కంటే గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరిస్తున్నారు. దేశంలోని పశ్చిమ, తూర్పు ప్రాంతాల్లో కొన్ని చోట్ల మాత్రం సాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు.ఏప్రిల్ - జూన్ మధ్య కాలంలో హీట్ వేవ్ (వేడి గాలులు) పరిస్థితులు సాధారణం కంటే ఎక్కువ సంఖ్యలో తలెత్తుతాయని అధికారులు అంచనా వేశారు. ఈ పరిస్థితి దేశంలోని ఉత్తర, తూర్పు, మధ్య ప్రాంతాలతో పాటు వాయువ్యంలో మైదాన ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. వేసవిలో వడగాలులు సహజమే. అయితే వడగాలులు తలెత్తే పరిస్థితులు రెట్టింపు అయ్యే అవకాశం ఉందన్నదే ఆందోళన కలిగించే అంశం.హీట్ వేవ్ పరిస్థితుల కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యే రాష్ట్రాల్లో రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కూడా ఉన్నాయి. ఈ జాబితాలో తెలుగు రాష్ట్రాలతో పాటు రాజస్థాన్, గుజరాత్, హర్యానా, పంజాబ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, బిహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్తో పాటు ఉత్తర కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలు, తమిళనాడు ఉన్నాయి. ఏప్రిల్ నెలలో పూర్తి దక్షిణాన ఉన్న కొన్ని ప్రాంతాలు, వాయువ్య దిశలో ఉన్న కొన్ని ప్రాంతాలు మినహా దేశమంతటా సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని IMD హెచ్చరిస్తోంది. రాత్రిపూట ఉష్ణోగ్రతలు సైతం సగటు కంటే ఎక్కువగా ఉంటాయని వెల్లడించింది. వేసవిలో ఎయిర్ ఫ్రయర్‌ను తలపించనున్న భారతదేశంలో విద్యుత్ డిమాండ్ కూడా పెరగనుంది. గత ఏడాది దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయి మార్కు 250 గిగావాట్లను దాటింది. గత ఏడాది మే 30న ఇది సంభవించింది. అంతకు ముందు ఏడాదితో పోల్చితే ఇది 6.3% అధికం. ఈ లెక్కన ఈ ఏడాది ఇంతకు మించిన విద్యుత్ డిమాండ్ ఏర్పడనుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలు అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోక తప్పదని వాతావరణ శాఖ హెచ్చరికలను బట్టి అర్థమవుతోంది.ఓవైపు వాతావరణ శాఖ వేడి గాలులు, గరిష్ట ఉష్ణోగ్రతల గురించి హెచ్చరిస్తుంటే.. మరోవైపు సెంట్రల్ వాటర్ కమిషన్ దేశవ్యాప్తంగా జలాశయాల్లో నీటి నిల్వలపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. అసలు సిసలు వేసవి మొదలుకాక ముందే దేశంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు నిండుకునే పరిస్థితికి చేరుకున్నాయి. దేశంలోని 150 ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు వాటి మొత్తం సామర్థ్యంలో 45%కు పడిపోయాయి. మునుపటి ఏడాది కంటే చాలా దిగువకు నీటి నిల్వలు కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. రుతు పవనాలు ప్రారంభమై దేశవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిస్తే తప్ప రిజర్వాయర్లలోకి కొత్తగా నీరు వచ్చి చేరే పరిస్థితులు లేవు. హిమాలయ నదుల్లో వేసవిలో మంచు కరగడం ద్వారా నీటి లభ్యత ఏమాత్రం తగ్గకుండా కొనసాగుతుంది. కానీ మధ్య భారతం నుంచి దక్షిణాది వరకు ఉన్న నదులన్నీ వర్షాధారమైనవే. వాటిని ఆధారం చేసుకుని నిర్మించిన జలాశయాల్లో నీటి నిల్వలు పెంచే అవకాశం లేదు. ఒకవేళ దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం ప్రక్రియ పూర్తయి ఉంటే.. ఈ పరిస్థితిని నివారించేందుకు ఆస్కారం ఉండేదని నిపుణులు చెబుతున్నారు. కానీ ఇప్పుడు దక్షిణాది నగరాల్లో నీటి కొరత సమస్య తప్పేలా లేదు.

# ఇంకా ఉంది..

## బీజేపీ ఛీఫ్ విషయంలో.. ఆచి తూచి అడుగులా...



జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 1:

వడపోత కంప్లీట్ అయింది. ప్రకటన రావడమే ఆలస్యం అన్నంత ప్రచారం జరిగింది. కానీ చివరి నిమిషంలో తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయింది. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి.. పొలిటికల్ పిక్చర్‌ను తలపిస్తోంది.ఆల్మోస్ట్ స్టేట్ చీఫ్ సెలెక్షన్ కంప్లీట్ అయిందని.. ఏ క్షణమైనా కాషాయ రథసారధి ఎంపికపై ప్రకటన రావొచ్చని అందరు అనుకున్నారు. కానీ చివరి నిమిషంలో ట్విస్ట్ ఇచ్చేలా ఉందట బీజేపీ అధిష్టానం. తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక విషయంలో ఆరునెలల పాటు సైలెంట్‌గా ఉండటమే బెటర్ ఆప్షన్‌గా భావిస్తుందట హైకమాండ్.తెలంగాణ బీజేపీ పెద్దల మౌనం వెనుక రీజన్ లేకపోలేదు. తెలంగాణ బీజేపీలో పాత నేతలు, కొత్తగా వచ్చిన నేతలు, దూకుడుగా వ్యవహరించే లీడర్స్..ఇలా రకరకాల ఈక్వేషన్స్‌తో గ్రూపులు కట్టుకున్నారు. పార్టీ అధ్యక్ష పదవి ఫలానా క్వాలిటీస్ ఉన్నవారికే ఇవ్వాలని ఓ వర్గం చెబుతుంటే.. క్వాలిటీస్ కాదు సీనియారిటీ ఇంపార్టెంట్ అన్నది మరోవర్గం వాదనట. ఇలా నేతలు ఎవరికి వారే తమ ప్రాధాన్యతల్ని కొత్త అధ్యక్ష పదవి మీద రుద్దే ప్రయత్నం చేయడంతో అసలేం జరుగుతోందో అర్థం కాని డైలమాలో పడిపోయిందట బీజేపీ హైకమాండ్. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒకరికి బీజేపీ అధ్యక్షుడి బాధ్యతల్ని అప్పగిస్తే.. మిగతా వర్గాలు అలకబూనడంతో పాటు అసంతృప్తి జ్వాలలు రగిల్చే అవకాశం ఉందని ఢిల్లీ పెద్దలు ఆనుమానిస్తున్నారట. నిజానికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపై హైకమాండ్ ఆరు నెలలుగా కసరత్తు చేస్తోంది. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఈటల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, రామచందర్ రావు లాంటి నేతల పేర్లను పరిశీలించారు. ఎవరికి పార్టీ పగ్గాలు అప్పగిస్తే బీజేపీకి మైలేజ్ వస్తుందోనని బీజేపీ హైకమాండ్ అభిప్రాయసేకరణ కూడా చేసింది. ఈ క్రమంలో పార్టీలో ఎక్కడా ఏకాభిప్రాయం లేదనే విషయం అధిష్టానికి స్పష్టంగా అర్థమైంది. కొత్తగా వచ్చినవారికి చీఫ్ బాధ్యతలు ఇవ్వకూడదని పాతవర్గం ఇప్పటికే అల్టిమేటం జారి చేసిందని సమాచారం.మరోవైపు అధ్యక్ష పదవిని ఆశిస్తున్నావారు సైతం హైకమాండ్ ముందు రకరకాల కండీషన్స్ పెట్టారని తెలుస్తోంది. గతంలో బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ పేరును ముందుగా పరిశీలించారట కమలం పెద్దలు. ఐతే తనకు తెలంగాణ పగ్గాలు అప్పగిస్తే కేంద్ర మంత్రి పదవిని తొలగించవద్దని బండి సంజయ్ కండీషన్ పెట్టారని కమలం ఆఫీస్‌లో టాక్ వినిపిస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒకరికి రెండు పదవులు ఇస్తే ఎలా అనే ఆలోచనలో పడిందట బీజేపీ హైకమాండ్. ఇక మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేరును సైతం పరిశీలించారు అధిష్టానం పెద్దలు. ఐతే తనను 2028 చివర్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల వరకు అధ్యక్షుడిగా కొనసాగించాలని ముందే చెప్పేశారట ఈటల. అందుకే ఈటల విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. ఇదే సమయంలో మరికొందరి పేర్లను తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పరిశీలించినా మెజార్టీవర్గాల నుంచి ఏకాభిప్రాయం రాకపోవడంతో వెనక్కి తగ్గిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఇలా తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక హైకమాండ్‌కు కత్తిమీద సాములా మారిందట. కాస్త టైమ్ తీసుకొని రథసారధిని ఎంపిక చేయడమే బెటర్ ఆప్షన్ అనుకుంటుందట బీజేపీ అధిష్టానం. మరికొన్నాళ్లు అధ్యక్షుడి ఎంపికను వాయిదా వేసి, ప్రస్తుతం బీజేపీ చీఫ్‌గా ఉన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డినే కొనసాగిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేస్తున్నారట బీజేపీ పెద్దలు.వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగనున్నాయి. గ్రేటర్ ఎన్నికలకు ముందు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని నియమించాలనే డెసిషన్‌కు వచ్చినట్లు సమాచారం. ఐతే అప్పటిలోగా తెలంగాణ బీజేపీలో ఉన్న గ్రూపులు, వర్గాలను ఏకతాటిపైకి తీసుకురావాలనేది బీజేపీ పెద్దల ఆలోచనగా తెలుస్తోంది.

# భూముల పరిరక్షణ కోసం ధర్నా

- బిఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు
- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థుల పైన, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేత దారుణం
- రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పైన యూనివర్సిటీ భూముల పైన రాజకీయం
- బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ



**జయభేరి, దేవరకొండ :**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థుల పైన, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేత దారుణం అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు.మంగళవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం ధర్నాకు వెళ్తున్న బిఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ........తెలంగాణ ఉద్యమంలో ఆశువులు బాసిన అమరవీరుల త్యాగాల ఫలమే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అని ఆయన గుర్తు చేశారు. తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది అని ఆయన అన్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతులు సాధించుకుంది, అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవాలు చేస్తున్నారు.దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది. యూనివర్సిటీ విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇది అని ఆయన అన్నారు.హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పది అని ఆయన అన్నారు.విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం కానీ ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటం అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పైన యూనివర్సిటీ భూముల పైన రాజకీయం దారుణం అని ఆయన అన్నారు.

వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలి అని అడిగారు.పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరియు దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే అని అన్నారు.పశ్చిమ హైదరాబాదులో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. సెంట్రల్ యూనివర్సిటీ చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటుంది అని అన్నారు.ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారు.

ఈ 400 ఎకరాలను అమ్మే ముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావం పైన అధ్యయనం చేశారా అని ఆయన ప్రశ్నించారు.2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది అని గుర్తు చేశారు. కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగిల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది అని ఆయన అన్నారు.ఈ భూములపై మొన్నీమధ్యే 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ. 30 వేల కోట్ల రూపాయలను సేకరించాలని ప్రయత్నం చేస్తుంది అని ఆయన అన్నారు.రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండా పైన ఉన్నాడు. ఫ్యూచర్ సిటీ 50 వేల ఎకరాలలో కడతామని చెప్పి ప్రచారం చేసుకుంటున్నారు.ఫార్మాసిటీ భూములతో పాటు మరో 30 వేల ఎకరాలు సేకరించి నూతన నగరం కడతామంటున్నారు. వైస్ ఛాన్సలర్ అనుమతులు లేకుండా పోలీసులు వెళ్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోకి వెళ్లే హక్కు పోలీసులకు ఉండదు కానీ విచ్చలవిడిగా పోలీసులను పంపించి విద్యార్థులను భయ భ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు.ఆడపిల్లలను కూడా ఇబ్బందులు పెడుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ విద్యార్థులైన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు లాంటి వాళ్ళు ఈ అంశంలో ఎందుకు మాట్లాడట్లేదు వారికి పిల్లల తరఫున నిలబడేందుకు మనసు ఎందుకు రావడం లేదు? అని అన్నారు. అరెస్టు అయిన వారిలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్, పొట్ట మధు, SK. జమిర్ బాబా, రాకేష్, తదితరులు ఉన్నారు.



## నూతన మకోన్స్ డే కేర్ స్కూల్ ప్రారంభం

- GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**జయభేరి, హయత్ నగర్ :**

మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ కోలన్ శివారెడ్డి నగర్ కాలనీ లోని నూతనంగా ఏర్పాటు చేసిన MAKOONS Day Care, PreSchool ను GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి, స్థానిక కాలనీ సంక్షేమ సభ్యులు మరియు వివిధ ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ చిన్నపిల్లలకు ముందుగా స్కూల్ లోకి వెళ్లే అలవాటును నేర్పించేందుకు డే కేర్,ప్రీ స్కూల్స్ ను ఏర్పాటు చేయడం మరియు వచ్చిన పిల్లలను కేర్ తీసుకోవడం ఎంతో కష్టమైనప్పటికీ ఎంత ఓపికగా నిర్వహిస్తుంటారు అని అన్నారు. చిన్న పిల్లలకు సంబంధించిన ఆట వస్తువులు మరియు ఏర్పాటు చేసిన ప్రీస్కూల్లో ఆహ్లాదకరమైన క్లాస్ రూములను ఏర్పాటు చేశారని అదేవిధంగా మా డివిజన్ పరిధిలో ప్రీస్కూల్ ను ఏర్పాటు చేసినందుకు యజమాన్యం లక్ష్మీ ప్రసన్నకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి, కుంట్లూర్ గ్రామ వార్డ్ కౌన్సిలర్లు మరయు బిజెపి డివిజన్ అధ్యక్షులు మునగాల హరీష్ రెడ్డి, కొండల్ రెడ్డి, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం




**జయభేరి, ఎల్బీనగర్ :**

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ కాలనీ మదర్ థెరిసా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకరయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన వారికి గవర్నర్ ఆఫ్ తెలంగాణ స్టేట్ వారు జారీచేసిన సర్టిఫికెట్లను ముఖ్యఅతిథిగా బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, గౌరవ అతిధి పూర్వ సివిల్ సప్లై డిస్టిక్ మేనేజర్ కట్ట బాలరాజు, సభాధ్యక్షులు ప్రముఖ కవి, రచయిత, మహాత్మా గాంధీ లా కాలేజ్ ఈసీ మెంబర్, తెలుగు శాఖ అధ్యక్షులు, సిటీ కళాశాల డాక్టర్ కోయ కోటేశ్వరరావుతో కలిసి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రక్తదాన శిబిరం ఏర్పాటుచేసిన మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ సొసైటీ వారికి అభినందనలు తెలియజేయడం జరిగింది, ప్రతి ఒక్కరూ రక్తదానం చెయ్యాలని పిలుపునిచ్చారు, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది, అనంతరం రక్తదానం చేసిన వారికి గవర్నర్ ఆఫ్ తెలంగాణ స్టేట్ తరపున జారీ చేసిన సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా చారిటబుల్ సొసైటీ సభ్యులు, సునీత, సుజాత, మేరీ, ఉమా, యోగిత, రాజు, సంతోష్, కిరణ్ తదితరులు ఉన్నారు.



## ఎస్ఎఫ్ఐ నాయకులు ముందస్తు అరెస్టు

**జయభేరి, పరకాల ఏప్రిల్ 01:**

హైదరాబాద్లోని సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం నిలిపివేయాలని పోరాటం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. అరెస్ట్ అయిన వారిలో హనుమకొండ జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు మడికొండ ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొచ్చు ఈశ్వర్ లు ఉన్నారు. వీరిని అక్రమంగా అరెస్టు చేసి పరకాల పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.ఈ సందర్భంగా బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ ముందస్తు అరెస్టు చేయడంతో ఎన్ని ఇబ్బందులు ఎదురైన యూనివర్సిటీ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తాం అని అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు 5 విడతల కరువు బత్యేం బకాయి




**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ కార్యవర్గం సమావేశం సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి అధ్యక్షతన ఈ రోజు జరిగినది ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు దామోదర్ రెడ్డి, అంకం చంద్రమౌళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 2023 నుండి నేటి వరకు 5 విడతల కరువు బత్యం( D.A) 14.25 శాతం మంజూరు చేయకపోవడం విచారకరం అని అన్నారు. మరియు ఒక శాతం పే పెన్షన్ నుండి తీసుకొని కార్పొరేట్ వైద్యం అందిస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయకపోవడం విచారకరం అన్నారు. పెరిగిన ధరలకు వలన ఉద్యోగులు, పెన్షనర్స్ చాలా ఇబ్బంది పడుతున్నారు అన్నారు. ఈ బడ్జెట్లో కూడ ప్రకటించక పోవడం బాధకలిగిస్తుంది అన్నారు. అనంతరం సభ్యులు ఆనందం కృష్ణయ్య రిటైర్డ్ వార్డెన్ 67వ పుట్టినరోజు వేడుక సందర్భంగా వారిని శాలువ, కిరీటంతో సత్కరించి స్వీట్ తినిపించడం జరిగినది. తాను వారి శ్రీమతి సంతోషం వ్యక్తం చేస్తూ మా దేవరకొండ కార్యవర్గం చక్కటి కార్యక్రమముల ద్వారా మమ్మల్ని ఆనంద పరుస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, కోశాధికారి పంగనూరు లింగయ్య, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్,కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్,ఆడిటర్ కాశిమల్ల చెన్నయ్య, కార్యవర్గం సభ్యులు మోటమర్రి పురుషోత్తం, గుమ్మడివెల్లి కోటయ్య, జంపాల యాదగిరి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

**జయభేరి, మేడ్చల్ :**



పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మైసమ్మగూడలోని చౌక ధరల దుకాణంలో కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయిపేట శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి నిరుపేద కుటుంబం ఆకలితో ఉండకుండా కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లాభం చేకూరనుందన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఈ పథకాన్ని అమలు చేస్తుందని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారి నరేందర్, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ కోమల, మైసమ్మగూడ అధ్యక్షుడు మద్దుల మాధవ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సుంకరి శ్రీనివాస్, నాయకులు సత్యనారాయణ, మల్లేష్, శంకర్, కౌశిక్, భారత్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేద ప్రజలందరికీ సన్న బియ్యం

**జయభేరి, మహేశ్వరం :**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషితో రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న అర్హులైన పేద ప్రజలందరికీ సన్న బియ్యంతో ధనికులు పేదలు అనే తేడా లేకుండా సన్న బియ్యంతో అన్నం తినాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అన్ని సంక్షేమకు కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుంది. మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ రామకృష్ణాపురం డివిజన్ పరిధిలో 1585 165 రేషన్ షాపులో సన్నబియ్యం పథకాన్ని శ్రీ రామకృష్ణాపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు శ్రీ ఖిల్లా మైసమ్మ అమ్మవారి దేవాలయం చైర్మన్ సురేంద్ర కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తలాటి రమేష్ నేత, NSUI శివ, జిల్లా జగన్నాథం బొడ్డుపల్లి మహేందర్, సందీప్, పెద్దవురా సైదులు, లింగస్వామీ గౌడ్, పగడాల శ్రీశైలం, కళ్యాణ్ యాదవ్, దోర్నాల చంద్రమౌళి, సంతోష్, అంజల్ రావు, నగేష్, విప్లవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ప్రారంభోత్సవం



**జయభేరి, దేవరకొండ :**

వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణములో మేఘ చలివేంద్రంను RTC DM తల్లాడ రమేష్ బాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ చేతుల మీదుగా ప్రారంభించబడినది. వాసవి క్లబ్ 104 A IPC లు లకుమారపు మల్లయ్య సుకన్య, బెల్లిదే మాధవి రవీందర్,గోవిందు కొండయ్య శైలజ డిస్టిక్ చైర్మన్ అర్థం రమేష్ డిస్టిక్ సెక్రెటరీ నీలా సంజీవ కుమార్ REC ఆలంపల్లి పద్మ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు చేదళ్ళ వెంకటేశ్వర్లు వాసవి కళ్యాణమండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు ఉప్పల శ్రీనివాస్ (చంటి) అన్ని సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు. వాసవి క్లబ్ అధ్యక్షులు సముద్రాల సహదేవ్ తెలియజేసినారు. వాసవి క్లబ్ దేవరకొండ అధ్యక్షులు సముద్రాల సహదేవ్ కార్యదర్శి గార్లపాటి శ్రీనివాసులు కోశాధికారి ఇడుకుల పుల్లయ్య వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు గుమ్మడవెల్లి మహా లక్ష్మి కార్యదర్శి వీరమల్ల భాగ్యమ్మ కోశాధికారి శిలా చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించబడినది.

## రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ




**జయభేరి, కోదాడ :**

అనంతగిరి మండలం అమీనాబాద్ రేషన్ షాప్ లో కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ ఆహార భద్రత కార్డుదారులకు రేషన్ సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏది ప్రజలకు సన్న బియ్యం అందించిన ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యాన్ని అందిస్తుందన్నారు అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదవారి నిజమైన ఆకలిని తీర్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఇది తెలంగాణలోనే కాదు దేశ చరిత్రలోనే చారిత్రాత్మకమైన విషయమని అన్నారు. దీంతో రేషన్ పక్కదారి పట్టకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ కోటేశ్వరరావు మాజీ వైస్ ఎంపీపీ రామ, కాంగ్రెస్ మండల గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, సీనియర్ నాయకులు దేగా కొండయ్య, ఈదుల కృష్ణయ్య, అనంతగిరి పిఎసిఎస్ డైరెక్టర్ బోడెపూడి సత్యనారాయణ, చిలకమూడు శ్రీనివాసరావు, అమీనాబాద్ గ్రామ శాఖ సాదే కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

- చెక్కులను అందజేస్తున్న మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా...



**జయభేరి, ములుగు, ఏప్రిల్ 01 :**

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ములుగు మండల అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా వారు ములుగు మండలంలోని సుమారు 3 లక్షల రూపాయల చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం రాజు, మామిడ్యాల మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, గుమ్మడి కృష్ణ, ముత్యాల గౌడ్, మల్లేష్ యాదవ్ ,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బాబు, భూమన్న, కనకరాజు ,నల్ల శీను, తుడుము గోపాల్, ముఖ్య శ్రీనివాస్, రవి ,కాంగ్రెస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ సింగం స్వామి, ముఖ్య సరిత, ముఖ్య విజయమ్మ ,మర్కంటి లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ ముందు సిబ్బంది నిరసన

- 4 నెలల నుండి వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన
- అధికారులు స్పందించాలని విజ్ఞప్తి

**జయభేరి, ఏప్రిల్ 1:**

శామీర్ పేట మండలం లాల్ గడి మలక్ పేట్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు పంచాయతీ సిబ్బంది నిరసన చేపట్టారు. గత నాలుగు నెలల నుంచి తమకు వేతనాలు రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో పచ్చదనం పరిశుభ్రతకు నిరంతరం శ్రమిస్తున్నప్పటికీ తమను పట్టించుకునే వారే కరువయ్యారని వాపోయారు. వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారుతోందని అన్నారు. అధికారులు, నేతలు స్పందించి తమకు వేతనాలు అందేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు.

## శామీర్ పేటలో ముందస్తుగా బీజేపీ నేతల అరెస్ట్

- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో ప్రభుత్వ వైఖరిపై నేతల మండిపాటు




**జయభేరి, ఏప్రిల్ 1:**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీజేపీ తలపెట్టిన ఛలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కు ఉమ్మడి శామీర్ పేట మండలం నుండి బిజెపి నేతలు వెళ్లేందుకు యత్నించగా పోలీసులు వారిని ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి శామీర్ పేట మండల మాజీ వైస్ ఎంపీపీ, బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు వంగరి హృదయ కుమార్ శామీర్ పేట మండల పార్టీ అధ్యక్షులు కొరివి కృష్ణ ముదిరాజ్, తూముకుంట మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం నర్సింహారెడ్డి, మూడుచింతలపల్లి మండల ప్రధాన కార్యదర్శి తప్పెట్ల నరేందర్ గౌడ్, శామీర్ పేట మండల మాజీ ప్రధాన కార్యదర్శి కీసరి నర్సింగ్ రావు, శ్రీకాంత్ రెడ్డి, యువ మోర్చా మాజీ అధ్యక్షులు శరత్ కుమార్,బిజెపి నాయకులు వెంకటేష్‌నాయక్, లెగిసెట్టి అరుణ్, శ్రీపాల్, శ్రీకాంత్ తదితరులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై ప్రభుత్వ తీరును నేతలు ఎండగట్టారు. అదే విధంగా విద్యార్థుల అక్రమ అరెస్ట్ లపై వారు మండి పడ్డారు.

## మద్యం మత్తులో గొడవ

- యువకుడి మెడపై మద్యం బాడిల్‌తో దాడి
- గాయాలపాలైన మోతి ప్రకాశ్



**జయభేరి, శామీర్‌పేట, ఏప్రిల్ 1 :**

మద్యం మత్తులో యువకుల మద్య వాగ్వివాదం దాడికి కారణమయ్యింది. క్వాటర్ బాటిల్‌తో యువకుడి మెడపై దాడి చేసి పరారైన సంఘటన జీనోమ్‌వాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు, బాధితుడి కథనం ప్రకారం వివరాలు... అలియాబాద్ గ్రామానికి చెందిన మోతి ప్రకాశ్ వృత్తిరిత్య ట్రాక్టర్ డ్రైవర్. మంగళవారం బస్టాప్ వద్దగల పంచర్‌షాప్ వద్దకు వచ్చాడు. అక్కడ ప్రకాశ్‌కు రాజు, సిద్ధార్థ్, ధర్మ మాటమాట పెరిగి గొడవకు దారితీసింది. ఈ గొడవలో మత్తులో ఉన్న వారు మద్యం బాటిల్ (క్వాటర్)తో మెడపై దాడి చేశారు. రక్తగాయాల మద్య అరుపులు కేకలు పెడుతు లాల్‌గడి మలక్‌పేట ఆనంద్‌నగర్ కాలనీలోకి పరుగులు పెట్టాడు. విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## ముగిసిన సిటీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమం

- హాజరైన ఉస్మానియా యూనివర్సిటీ కో ఆర్డినేటర్ ఈ. విద్యాసాగర్
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



**జయభేరి, ఏప్రిల్ 1:**

విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సంపాదించాలని, అదేవిధంగా సామాజిక బాధ్యతలు అలవరచుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ కో ఆర్డినేటర్ ఈ.విద్యాసాగర్ అన్నారు. మూడుచింతలపల్లి మండల కేశవరం గ్రామ పరిధిలోని శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి జూనియర్ కళాశాలలో ప్రభుత్వ సిటీ కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమం మంగళవారం నాటితో ముగిసింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యక్తిత్వ అభివృద్ధి ప్రతి ఒక్కరికి ఎంతో ముఖ్యమని ప్రతి మనిషి గెలుపులో ఇది ఎంతో దోహద పడుతుందన్నారు. అనంతరం మాదక ద్రవ్యాల వినియోగం, న్యాయం అన్యాయం అనే అంశాలపై చేపట్టిన నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక చంద్రయ్య, గోపాలకృష్ణ, ఎన్ఎస్ఎస్ శిబిరాల పిఓ డాక్టర్ వి.శ్రీదేవీ, డాక్టర్ బి. సుధక్షణ, డాక్టర్ ఎల్.తిరుపతి, డాక్టర్ బి. కృష్ణ చంద్రకీర్తి , డాక్టర్ రావింద్ర బాబు, కో ఆర్డినేటర్ డాక్టర్ డి.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆహార భద్రకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**జయభేరి, పరకాల, ఏప్రిల్ 01:**

మంగళవారం పరకాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు నేటి నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. పేద ప్రజల జీవన ప్రమానాలు పెంపొందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమం వారి ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. చారిత్రక పుటలలో నిలిచేది పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అని, దీనిని మార్చే ధైర్యం రాబోయే ఏ ప్రభుత్వానికి లేదన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ ఇస్తున్నామని తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న సన్న బియ్యం పథకాన్ని ఎన్నికల ముందు ఇచ్చిన మాట మేరకు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తున్నామన్నారు. 10 సంవత్సరాల పాలన చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. పేదలకు సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి పరకాల నియోజక వర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## లాల్ గడి మలక్ పేట గ్రామంలో సన్న బియ్యం పంపిణీ

- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది - కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్

**జయభేరి, ఏప్రిల్ 1:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలంలో కాంగ్రెస్ నేతలు ప్రారంభించారు.

ఇందులో భాగంగా లాల్ గడి మలక్ పేట గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాష్కీ శంకర్ గౌడ్ లు కలిసి సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అన్నారు.

ఇప్పటి వరకు ఎన్నో హామీలను నెరవేర్చిన ప్రభుత్వం ప్రస్తుతం రాష్ట్ర ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందనీ వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సిరిసాధుల శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి నర్సింగ రావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్, ఇంద్రమ్మ, కమిటీ సభ్యులు నల్ల పాండు, బాబు, అర్జున్, మల్లేష్, మహిళలు, గ్రామస్తులు తలారి సాయిబాబు, సల్లూరి దశరథ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## మజీద్ పూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ

- అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం - మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్

**జయభేరి, ఏప్రిల్ 1:**

రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పండుగ నాడు ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం మజీద్ పూర్ గ్రామంలో అట్టహాసంగా ప్రారంభమైంది. మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్ ఈ కార్యక్రమన్ని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఇందులో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుంకి మల్లేష్, ఏఎంసి డైరెక్టర్ తుంకి బిక్షపతి, మాజీ సర్పంచ్ వై. మల్లేష్, మాజీ ఎంపీటీసీ ఎస్. అశోక్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అద్యక్షుడు అబ్బగౌని భాస్కర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సామల జశ్వంత్ రెడ్డి, గిర్మాపూర్ నర్సింగరావు గౌడ్, అబ్బగౌని జగదీశ్వర్ గౌడ్, రేషన్ డీలర్ తుంకి రేణుక, తుంకి స్వామి, తుంకి లక్ష్మయ్య, గంగి రెడ్డి, అబ్బగౌని సత్యనారాయణ, కరోబార్ వీరేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అలియాబాద్ లో రేషన్ దుకాణ్ణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ


- ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది - సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్

**జయభేరి, ఏప్రిల్ 1:**

రేవంత్ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండల అలియాబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ప్రతి లబ్ధిదారునికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, అలియాబాద్ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి లు కలిసి సన్న బియ్యం పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పని, మడమ తిప్పని ప్రభుత్వం అని నిరూపించుకుంటుందని అందులో భాగంగానే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అన్నారు. రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు సన్న బియ్యం పంపిణీ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల మరింత విశ్వాసం పెరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల శంకర్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ రామ్ రెడ్డి, మేడి మల్లేష్, ధర్మారెడ్డి, రాములు, బాలేష్, బన్సీలాల్, వీరారెడ్డి, నాగ మల్లారెడ్డి, కృష్ణ, ప్రకాష్, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ యూత్ జనరల్ సెక్రెటరీ రాము, మండల యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ బిక్షపతి, నరసింహారెడ్డి, రేషన్ డీలర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.





## జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం

- వ్యక్తిని ఢీకొన్న కారు
- మామిడ్యాల గ్రామానికి చెందిన ప్రవీణ్ (23) మృతి

**జయభేరి, ఏప్రిల్ 1:**

రహదారిపై పడిన తన సెల్‌ఫోన్ ను తీసుకుంటున్న క్రమంలో కారు ఢీ కొని ఓ వ్యక్తి అక్కడిక్కడే మృత్యువాత పడ్డాడు. ఈ సంఘటన జీనోమ్‌వాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ములుగు మండలం మామిడ్యాల గ్రామానికి చెందిన పొట్ట ప్రవీణ్(23). తన డెలివరి పని ముగించుకుని సోమవారం రాత్రి ఇంటికి వెళ్తున్నాడు. మార్గమధ్యలో తుర్కపల్లి మహేశ్ ఫైర్ వర్క్స్ సమీపంలో తన సెల్ ఫోన్ రోడ్డుపై పడింది. దీంతో తన వాహనాన్ని రోడ్డు పక్కన ఆపి ఫోన్ తీసుకోవడానికి నడుచుకుంటు వెళ్తుండగా తుర్కపల్లి నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న కారు అతివేగంగా, అజాగ్రత్తగా వస్తూ రోడ్డుపై నడుచుకుంటు వెళ్తున్న ప్రవీణ్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాపాలైన ప్రవీణ్ అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకట్ రెడ్డి వెల్లడించారు.

## సామజిక పెన్షన్ పంపిణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వాడ చీపురుపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సామజిక పెన్షన్ పంపిణి కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ పాల్గోని లబ్ధిదారులు అందరికి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో జరుగుతున్న పెన్షన్ విధానం గురించి లబ్ధిదారులు అడిగి తెలుసుకొన్నారు అలాగే గ్రామంలో జరుగుతున్న పరిశుభ్రత, పారిశుధ్యం గురించి అధికారులతో వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, మండల పరిషతే అధికారులు, కూటమి పార్టీ నాయుకులు వియ్యపు చిన్నా, మొటూరు సన్యాసినాయుడు, చింతకాయల ముత్యాలు, గ్రామ పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం

- మహత్తర పథకానికి శ్రీకారం చుట్టారు..
- పేదలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..
- త్వరలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందిస్తాం..
- కరీంనగర్లో తాగునీటికి డోకా లేదు..
- సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు..
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- కరీంనగర్లో సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం
- పేదలకు సన్న బియ్యం పంపిణీ..

**జయభేరి, కరీంనగర్ :**



భారతదేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక మని, ముఖ్యమంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని మంత్రి పేర్కొన్నారు.

కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీ లో మంగళవారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు మంత్రి సన్న బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధనికులు తినే సన్న బియ్యాన్ని పేదలకు తమ ప్రభుత్వం అందిస్తున్నదని, ఈ పథకాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం తో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు. కరీంనగర్ జిల్లాలో 566 రేషన్ షాపుల ద్వారా 2,76,930 రేషన్ కార్డ్ దారులకు, ఎనిమిది లక్షల పదివేల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతినెల ఒక్కొక్కరికి ఆరు కిలో చొప్పున సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో వానాకాలంలో 72 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం ఉత్పత్తి అయిందని, దీని ద్వారా 34 వేల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు. తమ ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యం పండించేందుకు రైతులకు ఎకరానికి బోనస్ 500 రూపాయల చొప్పున అందిస్తున్నదని తెలిపారు. రైతులకు దాదాపు 36 కోట్ల రూపాయలు సన్న రకం వరి ధాన్యానికి బోనస్ కింద అందించామని చెప్పారు. పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ సర్కారు ఇలాంటి ఆలోచన చేయకపోవడం శోచనీయ మన్నారు. పేద ప్రజలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కరీంనగర్లో తాగునీటికి ఎలాంటి డోకా లేదని, కొందరు ప్రజలను కన్ఫ్యూజన్ చేసేందుకు తాగునీటి సమస్య ఉందని రాద్ధాంతం చేస్తున్నారని పేర్కొన్నారు. వారి మాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. కరీంనగర్లో జూలై వరకు ఎలాంటి తాగునీటికి ఎలాంటి సమస్య ఉండదని, ఒకవేళ ఎక్కడైనా తలెత్తినా అధికారులు తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు. ఎల్ఎండి రిజర్వాయర్లో ప్రస్తుతం 5.70 టీఎంసీల నీరు ఉందని, జూలై నెల వరకు కరీంనగర్లో తాగునీటి సమస్యకు ఎలాంటి డోకా లేదని తెలిపారు. మిడ్ మానేర్ రిజర్వాయర్లో ప్రస్తుతం 8.78 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని తెలిపారు.

తాగునీటిపరంగా ఎలాంటి ఇబ్బందులు రావని, ఒకవేళ ఎక్కడైనా తలెత్తిన అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటారని మంత్రి భరోసా ఇచ్చారు. సమర్ధవంతంగా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. తాగునీటిపై రాజకీయం చేసే వారిని ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకమైందని ప్రజలంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధనికులు తినే బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనంగా పని చేస్తుందని తెలిపారు. ఇన్ని రోజులు దొడ్డు బియ్యం అందించిన నేపథ్యంలో తలెత్తిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పేదలకు సన్న రకం బియ్యం అందిస్తున్నదని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక రకాలుగా ఆలోచించి ఈ మహత్తరమైన పథకానికి రూపకల్పన చేశారని తెలిపారు. బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకే సన్న రకం బియ్యం పంపిణీని ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. పేద ప్రజలంతా సన్నరకం బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంత్రి పలువురూ లబ్ధిదారులకు సన్నారకం బియాన్ని పంపిణీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, డీఎస్ఓ నర్సింగరావు, సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, అర్బన్ బ్యాంకు అసోసియేటెడ్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఆకుల పద్మ ప్రకాష్ నేతి కుంట యాదయ్య, నాయకులు మల్లికార్జున రాజేందర్, ఆకార భాస్కర్ రెడ్డి, మాచర్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




## లక్ష్మీపార్వతికి హైకోర్టులో ఎదురుదెబ్బ

**జయభేరి, విజయవాడ, ఏప్రిల్ 1:**

వైఎస్సార్సీపీ నేత లక్ష్మీపార్వతికి తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బసవతారకం ట్రస్టుకు మేనేజింగ్ ట్రస్టీగా తనను నియమించాలని కోరుతూ 2009లో దాఖలు చేసిన పిటిషన్పై హైకోర్టు విచారణ జరిపింది. 1995 నవంబర్ 18న ఎన్టీ రామారావు రాసిన సప్లిమెంటరీ విల్లుపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దిగువ కోర్టు చట్ట ప్రకారం వ్యవహరించలేదని కోర్టు తెలిపింది. సప్లిమెంటరీ విల్లును నిరూపించే క్రమంలో సిటీ సివిల్ కోర్టు సరైన పద్ధతిలో వెళ్లలేదని హైకోర్టు స్పష్టం చేసింది. విల్లుపై సంతకం చేసిన సాక్షి జె. వెంకటసుబ్బయ్య వారసుడు జె.వి. ప్రసాద్రావును సాక్షిగా దిగువ కోర్టు గుర్తించింది. 2018లో దిగువ కోర్టు ఈ ఆదేశాలు జారీ చేయగా.. తాజాగా దీనిని హైకోర్టు కొట్టివేసింది.వెంకటసుబ్బయ్య, వై. తిరుపతిరావుకు సమన్లు ఇవ్వకుండా వారి వారసులను సాక్షులుగా స్వీకరించడం చెల్లదని హైకోర్టు తెలిపింది. వారు చనిపోయినట్లు ఎలాంటి ఆధారాలు లేవని.. విల్లుపై సాక్షి సంతకం చేసిన వెంకట సుబ్బయ్య మరణించినట్లు నోటి మాట ద్వారా తెలుసుకుని ఆయన కుమారుడు జె.వి. ప్రసాద్రావును సాక్షిగా గుర్తించడం సరికాదని తెలంగాణ హైకోర్టు అభిప్రాయపడింది 1995లో రామారావు రాసినట్లు చెబుతున్న సప్లిమెంటరీ విల్లు ప్రకారం బసవతారకం ట్రస్టుకు తనను మేనేజింగ్ ట్రస్టీగా నియమించాలని లక్ష్మీపార్వతి 2009లో సిటీ సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే.. సప్లిమెంటరీ విల్లులో సంతకం చేసిన వెంకట సుబ్బయ్య చనిపోవడంతో ఆయన కుమారుడు ప్రసాద్రావును సాక్షిగా గుర్తించాలని లక్ష్మీపార్వతి కోరారు. తన తండ్రి వెంకట సుబ్బయ్య మరణించారని.. అలాగే రామారావు విల్లు రాసిన విషయం నిజమేనని.. తన తండ్రి తనకు సమాచారం ఇచ్చినట్లుగా ప్రసాద్రావు అఫిడవిట్లో పేర్కొన్నారు. దీంతో దిగువ కోర్టు ప్రసాద్రావును విచారించేందుకు అంగీకరించింది. అయితే, ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ బసవతారకం ట్రస్ట్, నందమూరి బాలకృష్ణ, నందమూరి హరికృష్ణలు హైకోర్టులో సివిల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్పై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు దిగువ కోర్టు ఇచ్చిన ఆదేశాలను కొట్టివేసింది.

# కొలిక్కి వస్తున్న పాస్టర్ ప్రవీణ్ కేసు



**జయభేరి, విజయవాడ, ఏప్రిల్ 1:**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పాస్టర్ ప్రవీణ్ పగడాాల మృతికేసులో ఇప్పటికే విచారణ కొనసాగుతోంది. మరో వైపు మీడియాలో వస్తున్న కథనాలు అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. తాజాగా వైన్ షాపులో మద్యం కొన్నట్లు వస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే ఆ వీడియో ఉన్నది ప్రవీణ్ కాదనే వాదనలు వినిపిస్తున్నాయి.పోలీసులు ఇప్పటి వరకూ ఈ వీడియోపై ఎటువంటి ప్రకటన చేయలేదు. ఇటీవల రాజమండ్రిలో ఐజీ మీడియాతో మాట్లడుతూ విజయవాడలో ఓ నాలుగు గంటల పాటు ప్రవీణ్ ఎక్కడ ఉన్నారు అనేది క్లారిటీ రాలేదని, ఆ విషయంపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు. తాజాగా విజయవాడలో ప్రవీణ్ ఓ మూడుగంటలపాటు గడిపిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఏలూరు వెళ్లే జాతీయ రహదారిపై , విజయవాడ శివారులో ప్రవీణ్ ప్రయాణిస్తున్న బైక్ పై నుండి ఒక్కసారిగా క్రింద పడిపోవడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎసై స్పాట్ కు వెళ్లి , ప్రవీణ్ ను ప్రక్కన కూర్చే బెట్టి , బైక్ రోడ్డు ప్రక్కన పార్క్ చేసినట్లుగా క్లారిటీ వచ్చింది. సుమారు సాయంత్రం 5.20నిమిషాల సమయంలో విజయవాడలో ప్రవీణ్ బైక్ స్వల్ప ప్రమాదానికి గురైనట్లు ఓ నిర్ధారణకు వచ్చారు. ప్రమాద సమయంలో బైక్ హెడ్ లైట్ ఊడిపోవడంతోపాటు ప్రవీణ్ సైతం చాలా నీరసంగా కనిపించాడని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ప్రవీణ్ ను అక్కడే సమీపంలో ఓ పార్కులు కూర్చోబెట్టి కాసేపు విశ్రాంతి తీసుకోమని సూచిండంతో వెంటనే రోడ్డుకు అనుకుని ఉన్నపార్క్ లో ప్రవీణ్ ఓ రెండున్నర గంటలపాటు సేదతీరారని చెబుతున్నారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న ట్రాఫిక్ ఎసై సుబ్బారావు ,తాను తీసిన ఫొటోలను , ఆ సమయంలో బైక్ హెడ్ లైట్ పగిలిఉన్న కండీషన్ ను చూపించారు.ప్రవీణ్ బైక్ పై నుండి పడినప్పుడు చూసి, ఆయనతో మాట్లడిన ఇద్దరు ప్రత్యక్ష సాక్షులలో ఒకరు ట్రాఫిక్ ఎసై సుబ్బారావు, మరొకరు సమీపంలో టీస్టాల్ నిర్వాహకుడు. తాజాగా వీరిద్దరు చెప్పిన వివరాల ప్రకారం ప్రవీణ్ బైక్ పై నుండి పడిపోవడంతోనే హెడ్ లైట్ ఊడిపోయింది. అక్కడే ఉన్న ట్రాఫిక్ ఎస్సై ,స్పందించి ప్రవీణ్ ను పైకి లేపి , బైక్ ప్రక్కకు పెట్టి మంచినీళ్లు ఇచ్చాడు. అప్పటికే కనీసం అడుగుతీసి అడుగు వేయలేనంత నీరసంగా ప్రవీణ్ ఉన్నారు. ఇది గమనించిన ట్రాఫిక్ ఎసై , కాసేపు విశ్రాంతి తీసుకోవాలిని సూచిండంతో ప్రవీణ్ అక్కడే ఫుట్ పాత్ ను ఆనుకుని ఉన్న పార్క్ లో ఓ రెండున్నర గంటలపాటు నిద్రపోయారు. ఆ తరువాత లేచి, సమీపంలోని టీస్టాల్ వద్దకు వెళ్లారు. వీపరీతంగా తలనొప్పిగా ఉంది టీ కావాలని అడగడంతో టీస్టాల్ నిర్వాహుడు టీ ఇచ్చినట్లు చెప్పాడు. అప్పటికే సమయం రాత్రి 8గంటలు కావొస్తోంది. హెడ్ లైట్ ఊడిపోవడం గమనించిన టీస్టాల్ నిర్వాహకుడు తాడుతో హెడ్ లైట్ కట్టే ప్రయత్నం చేసినప్పటికీ , ఫలితం లేదు. మీ కండీషన్ ఇలా ఉండి, హెడ్ లైట్ లేకుండా వెళ్లడం సేఫ్ కాదంటూ ట్రాఫిక్ ఎసైతోపాటు టీస్టాల్ నిర్వాహకుడు సైతం ప్రవీణ్ కు చెప్పారు. రాజమండ్రి దాటి వెళ్లాలి అని చెప్పడంతో హెడ్ లైట్ కట్టేందుకు వైర్ తీసుకురావడానికి టీస్టాల్ నిర్వాహకుడు వెళ్లగా,ఈలోపే ప్రవీణ్ బైక్ స్టార్ట్ చేసి వెళ్లిపోయారని తెలిపారు. ఈ సమయంలో తాను తీసిన ఫొటోలను సైతం చూపించారు ట్రాఫిక్ ఎసై సుబ్బారు. ఇలా ఓ మూడు గంటలపాటు విజయవాడలో ప్రవీణ్ ఆగినట్లు తేలిపోయింది. విజయవాడలో ఆ నాలుగు గంటలు ఎక్కడున్నాడో విచారణ చేపట్టామని గతంలో పోలీసులు చెప్పారు. ఇందులో ఓ మూడుగంటలు ఇలా గడిపినట్లు తేలిపోయింది. అయితే బైక్ పై నుండి పడిపోవడం, అప్పటికే విపరీతంగా నీరసంగా ఉండటానికి కారణాలు అంతుచిక్కని ప్రశ్నగా మారింది. కదల్లేని పరిస్థితిలో సైతం బైక్ నడుపుకుంటూ రాజమండ్రి బయలుదేరడం, ఆ తరువాత కొద్ది గంటల్లో మరణించడం జరిగింది. అయితే విజయవాడకు ముందు ప్రవీణ్ మరో గంట సమయం ఎక్కడ గడిపారు అనేది తేలితే ,కేసులో ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.



## భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక బస్ పాస్ క్యాంపు

**జయభేరి, పరవాడ:**

పరవాడ భవిత కేంద్రం నందు బుధవారం దివ్యాంగ విద్యార్థులకు కోసం బస్ పాస్ ల క్యాంపు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి 1 దివాకర్ రావు, మండల విద్యాశాఖ అధికారి 2 సాయి శైలజ తెలిపారు. దివ్యాంగులకు సిటీ పాస్,రూరల్ పాస్ చేయబడుతుందని దీని కోసం సదరన్ సర్టిఫికెట్ ,ఆధార్ కార్డు, రేషన్ కార్డు,ఫోటో తీసుకుని ఈ క్యాంపు కి రావలసి ఉంటుందని అన్నారు. ఈ క్యాంపు ని దివ్యాంగులు సద్వినియోగపరుచుకోవాల్సిందిగా మండల విద్యాశాఖ అధికారులు కోరారు ఈ క్యాంపు గురించి అదనపు సమాచారం కోసం భవిత ఉపాధ్యాయులు టి.కుమారి,జి. శ్రీనివాస్(9985152962) లను సంప్రదించవలెనని వారు తెలిపారు.

## సిఐటియు ఆధ్వర్యంలో జీవీఎంసీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ సుబ్బారావు వర్ధంతి



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలంలో దేశపత్రినిపాలెం లో జీవీఎంసీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా పనిచేసి మృతి చెందిన జి సుబ్బారావు ద్వితీయ వర్ధంతి సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ నిరంతరం కార్మిక సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి సుబ్బారావు అని ఆయన సేవలను కొనియాడారు. దళిత బడుగు బలహీన వర్గాల, కార్మికుల సమస్యలపై పోరాడే వారిని ఆయన పోరాట ఫలితంగా జీవీఎంసీ కార్మికులకు వేతనాలు పెరగడంతో పాటు ఈఎస్ఐ పీఎఫ్ అమలు చేయించుకోగలడం జరిగిందని అన్నారు. అనునిత్యం కార్మిక సమస్యలపై అధ్యయనం చేసే వారిని కార్మికులు చైతన్యపరిచి సమస్యల పరిష్కారానికి పోరాడే వారిని గుర్తు చేశారు. ఆయన మార్గంలో ప్రయాణించి భవిష్యత్ కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని ఆయన ఆశయ సాధనకై ప్రతి కార్మికుడు విషయాలని గని శెట్టి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వివి రమణ, లావరాజు, బంగారమ్మ, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మునిసిపల్ పరిధిలో సన్న బియ్యం పథకం ప్రారంభం

- రేవంత్ చిత్రపటానికి పాలభిషేకం

**జయభేరి, మేడ్చల్:**

మేడ్చల్ మునిసిపల్ పరిధి గ్రంథాలయం సమీపంలో రేషన్ షాప్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం రేషన్ కేంద్రాన్ని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడికి కడుపునిండా మూడు పూటలా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,పౌరసరఫరాల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపుతు పాలాభిషేకం చేశారు. దొడ్డు బియ్యం స్థానం లో సన్న బియ్యం పొందడం తో లబ్దీదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

## పీర్జాదిగూడలో సన్న బియ్యం పంపిణీ



**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని సబ్బండ వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ నెరవేరుస్తుందని,ప్రతిపక్షాలు ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేయడం వారు 10 ఏళ్లలో చేసింది ఏమీ లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రునాయక్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## హిందూ ఆలయాల్లో డ్రెస్ కోడ్..

దేశవ్యాప్తంగా హిందూ ఆలయాల్లో కొత్త మార్గదర్శకాలు అమలులోకి వచ్చాయి. సంప్రదాయ దుస్తులు ధరించి మాత్రమే ఆలయ ప్రవేశం చేసేందుకు అనుమతి ఉన్నది. ఈ క్రమంలో ఆలయాల్లో సంప్రదాయ వస్త్రధారణ ఆవశ్యకతపై హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేసింది. ఆధ్యాత్మిక ప్రదేశాల్లో అందరూ సరైన వస్త్రాలు ధరించాలని సూచించింది. ల్యాక్మే ఫ్యాషన్ వీక్‌లో రకుల్ ఈ వ్యాఖ్యలు చేసింది. పబ్లిక్ ఫిగర్‌గా మనం ఏ పని చేసినా బాధ్యతాయుతంగా చేయాలనేది తన అభిప్రాయమని పేర్కొంది. ఫ్యాషన్ విషయానికి వస్తే సందర్భాన్ని బట్టి మన డ్రెస్సింగ్ ఉండాలని అభిప్రాయపడింది. దేవాలయానికి వెళ్లే సమయంలో.. అందుకు తగినట్లుగా సాంప్రదాయ వస్త్రధారణ ఉండాలని తెలిపింది. జిమ్‌కు వెళ్లిన సందర్భంలో వర్కట్స్‌కు వీలుగా డెస్‌లు వేసుకోవాలని.. డిన్నర్‌కి వెళ్లిన సమయంలో ఆ సందర్భానికి అనుగుణంగా డ్రెస్ ధరించాలని సూచించింది. సందర్భానికి అనుగుణంగా వస్త్ర ధారణ ఉండాలని తెలిపింది. ఇదిలా ఉండగా.. దేశవ్యాప్తంగా ప్రముఖ ఆలయాల్లో భక్తులకు డ్రెస్ కోడ్ అమలు అవుతున్న విషయం తెలిసింది. ఈ ఏడాది జనవరిలో ముంబయిలోని ప్రముఖ సిద్ధి వినాయక ఆలయంలోనూ డ్రెస్ కోడ్‌ని అమలులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. పురుషులు ధోతీ, పంచె ధరించాలని, మహిళలు సారీ, సల్వార్ కమీజ్ ధరించాలని భారతీయ సంప్రదాయ వస్త్రాలను మాత్రమే ధరించి ఆలయానికి రావాలని ఆలయ ట్రస్ట్ తెలిపింది. ఆలయ ప్రాగణంలో పొట్టి దుస్తులు, శరీరాన్ని స్పష్టంగా చూపించే దుస్తులు ధరించి రావడాన్ని నిషేధించారు. భక్తులు సంప్రదాయ దుస్తుల్లో మాత్రమే ఆలయానికి రావాలని ఆంక్షలు విధించింది. ఇప్పటికే తమిళనాడు, ఏపీ, తెలంగాణ, కేరళలోని ప్రముఖ ఆలయాల్లో డ్రెస్ కోడ్ నిబంధన అమలులో ఉంది. ఇదిలా ఉండగా.. రకుల్ సినిమాల విషయానికి వస్తే.. చివరిసారిగా భారతీయుడు2 మూవీలో కనిపించింది. ప్రస్తుతం తమిళ సినిమా భారతీయుడు3, హిందీలో దే దే ప్యార్ దే మూవీలో నటిస్తున్నది. చివరిసారిగా తెలుగులో 2011లో కొండపొలం సినిమాలో నటించింది. ఆ తర్వాత నేరుగా తెలుగులో సినిమాలు చేయలేదు. కేవలం బాలీవుడ్‌తో పాటు తమిళంలోనే చిత్రాలు చేస్తూ వస్తున్నది.

## కొత్త దర్శకుడితో నాగచైతన్య 25వ చిత్రం.!



Naga తండేల్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్నాడు అక్కినేని హీరో నాగచైతన్య. చందు మొండేటి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో సాయి పల్లవి కథానాయికగా నటించింది. ఆంధ్రప్రదేశ్‌కి చెందిన జాలర్లు గుజరాత్‌లో చేపల పట్టడానికి వెళ్లి అక్కడ పాకిస్థాన్ కోస్ట్ గార్డులకు చిక్కుతారు. అయితే వీరిని భారత ప్రభుత్వం ఎలా బయటకు తీసుకువచ్చిందనే కథతో ఈ సినిమా వచ్చింది. ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం దాదాపు రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం నాగ చైతన్య 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండుతో ఓ మిథికల్ థ్రిల్లర్ చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే మొదలుపెట్టిన ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ చిత్రం చైతూ కెరీర్‌లో 24వ సినిమాగా తెరకెక్కుతుండగా.. తన 25వ చిత్రం కోసం భారీ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. తెలిసిన దర్శకులను కాకుండా ఈసారి కిషోర్ అనే కొత్త దర్శకుడితో తన 25వ చిత్రం చైతూ చేయబోతున్నాడని టాక్. కిషోర్ చెప్పిన కథ చైతన్యకి బాగా నచ్చడంతో సినిమా చేసేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. కాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## ఆయన సినిమా అనగానే భయపడ్డా!

'చేస్తున్న క్యారెక్టర్‌ని బట్టి ఆయన బిహేవియర్ ఉంటుంది. జోవియల్ క్యారెక్టర్ చేస్తుంటే సెట్‌లో కూడా జోవియల్‌గా ఉంటారు. అదే సీరియస్ క్యారెక్టర్ చేస్తుంటే సెట్‌లోనూ గంభీరంగా ఉంటారు. ఒక్కసారి మేకప్ వేసుకున్న తర్వాత పాత్రగా మారిపోతారు. అలాంటి యాక్టర్‌ని నేను ఇప్పటివరకూ చూడలేదు.' అంటూ బాలకృష్ణను కొనియాడారు నటి సంయుక్త మీనన్. ప్రస్తుతం ఆమె బాలకృష్ణ 'అఖండతాండవం' సినిమాలో కీలక భూమిక పోషిస్తున్న విషయం తెలిసిందే. ఆ పాత్ర గురించి, బాలకృష్ణతో వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ గురించి ఇటీవల ఓ తమిళ ఇంటర్వ్యూలో ఆసక్తికరంగా మాట్లాడింది సంయుక్త. ఇంకా చెబుతూ 'బాలయ్యసార్ సినిమా అనగానే ముందు భయపడ్డా. ఆయన లెంజండరీ యాక్టర్. ఆయన కెరీర్‌లో సగం కూడా ఉండదు నా వయసు. హ్యాండిల్ చేయగలనా? అని సందేహించా. కానీ లొకేషన్‌లోకి వెళ్లాక, ఆర్టిస్టులను ఆయన ఓన్ చేసుకునే తీరు చూసి ఆశ్చర్యపోయా. తొలి గంటలోనే నా అనుమానాలన్నీ పటాపంచలైపోయాయి. 'నువ్వు మంచి యాక్టర్‌వి.. నీకు ఇది పెద్ద విషయం కాదు..' అంటూ భుజం తట్టేవారు. ఇందులో నా పాత్ర రెగ్యులర్ హీరోయిన్ పాత్రలా ఉండదు. విభిన్నంగా ఉంటుంది. అంతకు మించి చెప్పను.' అన్నారు సంయుక్తా మీనన్.



## ఛాన్స్ కొట్టేసిన అక్కినేని కోడలు..

అక్కినేని కోడలు, నటి శోభితా ధూళిపాళ్ల బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. పెళ్లికి ముందు బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ నాగచైతన్యతో పెళ్లి అనంతరం కొద్దిరోజులు సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మళ్లీ సినీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది ఈ భామ. తమిళ ప్రముఖ దర్శకుడు పా.రంజిత్ ఒక సినిమాను తెరకెక్కించబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా శోభితా ధూళిపాళ్లకు అవకాశం దక్కినట్లు తెలుస్తుంది. తమిళ అగ్ర దర్శకుడిలలో పా.రంజిత్ ఒక్కడు. అట్టకత్తి మద్రాస్, కబాలి, కాలా, సర్పాట్ట పరంబరై, తంగలాన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ని సంపాదించుకున్నాడు రంజిత్. అయితే తంగలాన్ తర్వాత రంజిత్ వెట్టువం అనే ఒక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో దినేశ్ హీరోగా నటించబోతుండగా.. ఆర్య విలన్ పాత్రలో నటించనున్నాడు. అట్టకత్తి చిత్రం తరువాత వీరి కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. అయితే ఈ సినిమాలోనే శోభితా ధూళిపాళ్లను హీరోయిన్‌గా తీసుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే శోభితకు ఇది మంచి అవకాశం అని చెప్పవచ్చు.







## ఆక్షన్ వద్దు.. ఆక్సిజన్ కావాలి!

### హెచ్‌సీయూ భూముల వేలంపై సినీతారల ఆగ్రహం

### సోషల్‌మీడియా వేదికగా నిరసన, ట్రెండింగ్‌లో 'సేవ్ హెచ్‌సీయూ' హ్యాష్ ట్యాగ్

దేశంలోనే ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూముల వేలం విషయంలో రేవంత్ ప్రభుత్వం అనుసరిస్తున్న దౌర్జన్యపూరిత వైఖరిని పలువురు సినీప్రముఖులు సోషల్‌మీడియా వేదికగా ఆక్షేపించారు. వన్యప్రాణుల ఆక్రందనల నడుమ పచ్చటి అడవిని జేసీబీలతో నేలమట్టం చేయడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సేవ్ గ్రీన్‌లంగ్స్ ఆఫ్ హైదరాబాద్' అంటూ సోషల్‌మీడియా వేదికగా నినదించారు. వేలానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న యూనివర్సిటీ విద్యార్థులకు మద్దతు ప్రకటించారు. 'సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ' అనే హ్యాష్‌ట్యాగ్‌తో తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు.
'ఈ విధ్వంసం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇది మంచిది కాదు. ఈ అరాచకానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న విద్యార్థులు, పౌరుల పక్షాన నేను నిలబడతాను. వారి నిరసనకు అందరూ మద్దతు ప్రకటించాలని, మన భవిష్యత్తు కోసం కదిలిరావాలని ప్రజలను కోరుతున్నా' అంటూ ప్రముఖ నటుడు ప్రకాష్‌రాజ్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. దీనికి 'సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ' 'ఆక్సిజన్ నాట్ ఆక్షన్' 'సేవ్ హెచ్‌సీయూ' అనే హ్యాష్‌ట్యాగ్‌లను జత చేశారు. పోస్ట్ చేసిన కొద్ది గంటల్లోనే ఈ పోస్ట్‌ను లక్షల మంది వీక్షించారు. సీనియర్ నటి రేణూ దేశాయ్ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో వరుస వీడియోలతో హెచ్‌సీయూ ఘటనలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. యూనివర్సిటీ భూములను కాపాడుకునేందుకు అందరూ ఉద్యమించాలని కోరింది. యూనివర్సిటీ క్యాంపస్‌లో ఒక్క దుప్పి కూడా లేదని చెప్పిన సీఎం రేవంత్ స్టేట్‌మెంట్‌ను ఉటంకిస్తూ దుప్పుల మంద ఉరుకుతున్న వీడియోను షేర్ చేసింది. 'ఒక్కసారి ఈ వీడియోను సీఎం రేవంత్‌రెడ్డికి పంపించండి' అని రేణూదేశాయ్ కోరింది. ప్రభుత్వం చేస్తున్న విధ్వంసకాండలో అడవిలోని మూగజీవులు ఎక్కడికి వెళ్లాలో తెలియక బిక్కుబిక్కుమంటున్నాయని రేణూదేశాయ్ ఆవేదన వ్యక్తం చేసింది. అడవి నేలమట్టంతో హెచ్‌సీయూ భూములనే కాదు నగరంలోని కోటి 20లక్షల మంది ప్రజల గ్రీన్‌లంగ్స్‌ను కూడా ధ్వంసం చేస్తున్నారంటూ ఓ వీడియోను పోస్ట్ చేసింది.
హెచ్‌సీయూ భూముల వేలానికి వ్యతిరేకంగా అగ్ర దర్శకుడు నాగ్‌అశ్విన్ గతంలోనే స్పందించారు. 400 ఎకరాల భూమిని అమ్ముకోవడం మన ఖర్మ అంటూ వ్యాఖ్యానించారు. తాజాగా ప్రకాష్‌రాజ్, రేణూదేశాయ్ ఈ ఘటనపై తమ నిరసన వ్యక్తం చేశారు. అడవి ధ్వంసం అవుతుంటే నెమళ్ల ఆక్రందనలు ప్రతిధ్వనిస్తున్నాయి, ఈ వేలాన్ని ఆపాలి అంటూ ప్రియదర్శి, కావ్యా కల్యాణ్‌రామ్, ఫరియా అబ్దుల్లా, రష్మి, అనసూయ వంటి తారలు హెచ్‌సీయూ భూముల వేలానికి వ్యతిరేకంగా స్పందించారు. 'ఆల్ ఐస్ ఆన్ హెచ్‌సీయూ' 'సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ' హ్యాష్‌ట్యాగ్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్‌లు పెట్టారు. వీరితో పాటు సినీ రంగంలోని పలువురు యువ హీరోలు, దర్శకనిర్మాతలు కూడా హెచ్‌సీయూలో విద్యార్థులపై జరుగుతున్న దౌర్జన్యం, గ్రీన్ కారిడార్ విధ్వంసం పట్ల ఆగ్రహంగా ఉన్నారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com